


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 35, పేజీలు - 08

ఆదివారం, జూన్ 2, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# నకిలీ దుర్గ జంప్

## రెవెన్యూ భూ బకాసురుడు -3

- అసలు దుర్గ ఆచూకీ లభ్యం.! - చిరునామా కనిపెట్టిన ఖమ్మం అర్బన్ పోలీసులు
- 'పూణే'లో ఉంటుందన్న సమాచారం.! - మంత్రి, ఐజీ పేరుతో 'లిఫ్టింగ్'ల డ్రామా.!
- 'గోనె' సంచిలో వేసి తొక్కటమే.?




**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** రియల్ ఎస్టేట్ బ్రోకర్ల మాయాజాలానికి రాజకీయ బ్రోకర్ల ఇంద్రజాలం తోడైతే వెరసి ఖమ్మం అర్బన్ మండలంలో జరిగిన రెవెన్యూ భూ బకాసురుడి లీలలో మరోసారి బయటపడింది. ఇక 'అసలు దుర్గ' సమాచారం పోలీసులకు అందగా 'నకిలీ దుర్గ' జంప్ అయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 'గోనె' అనే రియల్ ఎస్టేట్ బ్రోకర్ బేరసారాలకు దిగినట్లు తెలుస్తోంది. ఇతగాడి చరిత్ర గురించి బాగానే 'ప్రజాప్రశ్న' పరిశోధించింది. తప్పకుండా భవిష్యత్ లో మాట్లాడుకోవాల్సిందే.!

### ఎట్టకేలకు 'అసలు దుర్గ' సమాచారం

ఖమ్మం అర్బన్ మండలం, వెలుగుమట్ల రెవెన్యూ పంచాయితీ, పుట్టకోట గ్రామంలోని సర్వే నెంబర్ 9 అలో ఖమ్మం అర్బన్ పోలీసులు కీలక ఆధారాలను సంపాదించినట్లు తెలుస్తోంది. రెవెన్యూశాఖ ఉద్యోగి భూక్యా శ్రీరాం, రావులపాటి శ్రీనివాస్ రావు, వల్లమూడి సైదులు 2008, మార్చి 18న డాక్యుమెంట్ (నెంబర్: 2906/2008) అసలు దుర్గకు బదులు డమ్మీ దుర్గతో రిజిస్టర్ చేయించుకున్న విషయం తెలిసిందే.! అసలు దుర్గ సమాచారం ఖమ్మం అర్బన్ పోలీసులు ఎట్టకేలకు కనిపెట్టగలిగారు. అసలు దుర్గ ప్రస్తుతం 'పూనే'లో ఉందన్న సమాచారం.!

### నకిలీ దుర్గ సృష్టికర్త ఎవరు.?

ఈ ఫోర్జరీ డాక్యుమెంట్ భూ వ్యవహారంలో 'నకిలీ దుర్గ' కీలకంగా మారింది. ఈ నకిలీ దుర్గ ఎవరు.? ఈమెను రంగంలోకి దించింది ఎవరు.? అందుకు చేతులు మారిన సొత్తు ఎంత.? ఈ ప్లానింగ్ ఎవరిది.? అమలు చేసింది ఎవరు.? ఇప్పుడు పోలీసుల ముందున్న శేష ప్రశ్నలు.

### పోలీసుల కింకర్తవ్యం.?

పోలీసుల ముందున్న కింకర్తవ్యాలలో సర్వే జరిపించటం. ఆ ఫైలు ఇప్పటికే ఏ.డి, సర్వే వారికి చేరినట్లు తెలుస్తోంది. మరొకటి 'నకిలీ దుర్గ'ను పట్టుకొని అందులో ఉన్న కీలక వ్యక్తులను అరెస్ట్ చేయడం. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఈ కేసు విషయంలో ఒక స్పష్టత ఉండే అవకాశం ఉంది.

### చివరిగా

'ప్రజాప్రశ్న' ఎవరి బెదింపులకు భయపడదని, ఎవరైనా ఆ కోణంలో ప్రయత్నాలు చేస్తే 'గోనె' సంచిలో వేసి తొక్కటమే తరువాయి.





ప్రజాప్రశ్న

ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada

అసలు దుర్గ ఎక్కడ..?




### మంత్రి, డిఐజీ పేరుతో 'లిఫ్టింగ్'ల డ్రామా.!

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 'ప్రగతి' సాధించిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ గతంలో బిఆర్ఎస్ కు చెందిన ఓ మంత్రి దగ్గర దందాలు చేసుకొని 'చిల్లర'గా బతికేవాడు. తాజాగా కాంగ్రెస్ లోకి దూకిన ఆయన సౌమ్యుడైన ఓ మంత్రి పేరు చెప్పుకొని 'గోనె' సంచిలో బతుకీడుస్తున్నాడు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మూడు, నాలుగు కేసులు పెట్టి ఒకరిని 'లిఫ్ట్' చేసి జైలుకు పంపాలనే వదంతులను ప్రచారంలో పెట్టాడు. ఇతగాడి 'సోది' కబుర్లకు 'చెక్' పెట్టడానికి 'ప్రజాప్రశ్న' ఆ మంత్రి వద్ద ఇతగాడి గత చరిత్ర అంతా ప్రస్థావించడం జరిగింది. ఆ మంత్రి ఇతగాడిని దూరంగా ఉంచిన విషయం 'ప్రజాప్రశ్న' ఆ మంత్రి వద్ద నిర్ధారించుకుంది. ఇక్కడ వరంగల్ ఉండే ఓ పోలీసు ఉన్నతాధికారి పేరు ప్రస్థావించడం జరిగింది. అక్కడ కూడా 'భూక్యా' ఫోర్జరీ లీలల గురించి ప్రస్థావించడం జరిగింది.

### జస్ట్ వెయిట్ అండ్ సీ

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మరో సంచలన పరిశోధన కథనం

## ముగిసిన లోక్‌సభ ఎన్నికల ఘట్టం

### - అందరి ఎదురుచూపులు జూన్ 4 కోసమే




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. మొత్తం 7 విడతల పోలింగ్ శనివారంతో (జూన్ 1) పూర్తైంది. చివరి విడతలో 7 రాష్ట్రాలు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 57 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఈ విడతలోనే ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి నుంచి బరిలో ఉన్నారు. ఆయనతో పాటు మరి కొందరు ప్రముఖులూ ఇదే విడతలో రేసులో ఉన్నారు. ఏడో విడతలో సాయంత్రం 5 గంటల నాటికి మొత్తం 58.3% పోలింగ్ నమోదైనట్టు ఈసీ అధికారికంగా వెల్లడించింది. ఏప్రిల్ 19వ తేదీన మొదటి విడత పోలింగ్ మొదలైంది. సుదీర్ఘంగా దాదాపు 44 రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది.

6లో ▶

## తెలంగాణ రావడమే పదివేలనుకున్నారా ?

### - విభజన హామీలు ఎందుకు నెరవేరలేదు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 బిల్లులో తెలంగాణకు పలు రకాల హామీలు ఇచ్చారు. అయితే ఈ హామీల్లో అత్యధికం చేస్తామని ఉండటం కాకుండా పరిశీలిస్తామని చట్టంలో ఉండటంతో ప్రభుత్వాలు కూడా గట్టిగ అడగలేకపోయాయి. ఏర్పాటు చేస్తామని నికరంగా హామీ ఇచ్చిన కొన్ని హామీలు కూడా నెరవేరలేదు. విభజన హామీల్లో గిరిజన విశ్వవిద్యాలయం ఒక్కటే ఖచ్చితంగా చేస్తామని చెప్పారు. అది కూడా పూర్తిగా నెరవేరలేదు. ములుగులో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ యూనివర్శిటీ కోసం 331 ఎకరాలను, తాత్కాలిక వసతి కోసం భవనాలను కేటాయించింది. పదేళ్లకు శాశ్వత నిర్మాణాలు కూడా పూర్తి కావాల్సి కానీ ఒక్క అడుగు ముందుకు పడింది.

### నదీ జలాల సహా సమస్యలన్నీ పెండింగ్

కేంద్రం మధ్యవర్తిగా ఉంటూ పలు అంశాలపై తెలంగాణ, ఏపీ రాష్ట్రాలతో 31 సార్లు సమీక్షలు జరిపామని పార్లమెంట్‌లోనే కేంద్రం ప్రకటించింది. తాత్కాలిక నదీ జలాల కేటాయింపులనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.కృష్ణా బేసిన్‌లో తెలంగాణకు సగం వాటా కావాలని డిమాండ్ చేస్తోంది. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 లోని

6లో ▶

## తెలంగాణ ఉద్యమ ఘట్టాల ప్రత్యేకం

2లో ▶

## ఎగ్జిట్ పోల్స్ ఎందుకు.. ఇదీ మన లెక్క

### - తేల్చేసిన జగన్




అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటన ముగించి అమరావతి చేరుకున్నారు. పార్టీ ముఖ్యులు కలిసారు. ఎన్నికల తరువాత జగన్ ఐప్యాక్ టీంతో సమావేశం సమయంలో 2019 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని ధీమాగా చెప్పుకొచ్చారు. అయితే, అది సాధ్యమా అనే చర్చ జరిగింది. అటు చంద్రబాబు సైతం గెలుపు పైన నమ్మకంతో ఉన్నారు. తనను కలిసిన పార్టీ ముఖ్యులతో జగన్ ఎన్నికల ఫలితాల పై కీలక వ్యాఖ్యలు చేసారు. తన అంచనాలను వెల్లడించారు.

### జగన్ మరోసారి

ఎన్నికల పోలింగ్ తరువాత జగన్ తన విజయంతో పాటుగా గెలిచే సీట్ల లెక్కలను వెల్లడించారు. ఐప్యాక్ టీం సమావేశంలో 2019లో సాధించిన 151 ఎమ్మెల్యే, 22 ఎంపీ సీట్ల కంటే ఎక్కువ వస్తాయని చెప్పుకొచ్చారు. దీని పైన పొలిటికల్ సర్కిల్స్ లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. పోలింగ్ సరళి చూసిన వారికి

6లో ▶

## గవర్నర్ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్ సమావేశం

### - తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేళ్ల తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లను చురుగ్గా చేస్తోంది. రాష్ట్రంలోని ప్రముఖులను ఆహ్వానిస్తోంది. అందులో భాగంగా తెలంగాణ గవర్నర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసం నుంచి బయల్దేరి నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లారు. అక్కడ తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌తో సమావేశమయ్యారు. వేడుకగా నిర్వహిస్తున్న ఆవిర్భావ ఈవెంట్‌కు రావాలని ఆహ్వానించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ లోనే ట్యాంక్ బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 2న ఉదయం పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ జెండా ఆవిష్కారణ, ఇతర కార్యక్రమాలు

6లో ▶

## జై తెలంగాణ అని నోటినిండా పలుకు

### - రేవంత్ రెడ్డికి కేసీఆర్ 22 పేజీల సంచలన లేఖ

- తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ అవమానిస్తోందని లేఖలో పేర్కొన్న కేసీఆర్
- బీఆర్ఎస్‌ను ప్రభుత్వం అడుగడుగునా అవమానించిందని ఆవేదన
- తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజాపోరాటం, అమరుల త్యాగాల ఫలితమని వెల్లడి
- కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను తిరోగమన దిశగా తీసుకుపోతోందన్న కేసీఆర్

6లో ▶



## గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ క్యాండిల్ ర్యాలీ

### - పాల్గొన్న కేసీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని తొలిసారిగా ప్రతిపక్ష హెూదాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్నాయి. జూన్ 2 సందర్భంగా

6లో ▶




# ద బిల్ ఈజ్ పాస్‌డ్

## - ఈ మాట వెనుక అలుపెరుగని పోరాటం, ఎందరిదో త్యాగం


### (ప్రజాప్రశ్న - ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేకం)

'ద బిల్ ఈజ్ పాస్‌డ్'.. అవును ఈ మాట వింటే ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడి మనసు ఉప్పొంగుతుంది. ఎన్నో పోరాటాలు, ఎందరివో ఆత్మ బలిదానాలు, ఎన్నో ఉద్యమాలు, విద్యార్థుల నిరసనలు, నిరుద్యోగుల ఆర్తనాదాలు. 'మా నిధులు,



మా నీళ్లు, మా ఉద్యోగాలు మాకే కావాలి' అంటూ ఎందరో ఉద్యమకారులు తమ జీవితాలను త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రమే ఊపిరిగా తెలంగాణ ఆవిర్భావమే శ్వాసగా అలుపెరుగని పోరాటం చేస్తే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఏర్పాటులో ప్రతీ ఉద్యమం ఓ కీలక ఘట్టమే. తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో ఎన్నో ఘట్టాలు ఇప్పటికీ కొన్నిసార్లు కళ్లముందు కదలాడుతాయి. ప్రత్యేక రాష్ట్రం సాధన వెనుక ఉన్న ఆ పోరాట ఘట్టాలను ఓసారి గుర్తు చేసుకుంటే..!

#### - ఓ ఒప్పందం.. ఓ ఉద్యమం



పెద్ద మనుషుల ఒప్పందం తెలుగు రాష్ట్రాలు కలవడానికి, విడిపోవడానికి కారణమైంది. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆఘమేఘాల మీద నాటి మద్రాస్ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని తరలించింది. ఆంధ్ర రాష్ట్రం ఎగువ భాగంలో ఎక్కువ పరీవాహక ప్రాంతం ఉండడం, హైదరాబాద్ ద్వారా ప్రవహించే కృష్ణా, గోదావరి నదీ జలాల అందుబాటు వంటి కారణాలు.. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును ప్రేరేపించాయి. దీన్ని చాలామంది తెలంగాణ ప్రాంత నాయకులు వ్యతిరేకించారు. వారి భయాలు తొలగించేలా తెలంగాణ ప్రాంతానికి అనేక హామీలతో ఓ తీర్మానం పెద్ద మనుషుల ఒప్పందానికి దారి తీసింది. అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1956 మార్చి 5న నిజామాబాద్‌లో జరిగిన భారత్ సేవక్ సమాజ్ సమావేశంలో విశాలాంధ్ర రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారు.

#### - జై తెలంగాణ ఉద్యమం



అయితే, పెద్ద మనుషుల ఒప్పందంలోని పలు రక్షణల ఉల్లంఘనలు, ప్రాంతీయ వివక్షలతో 1969లో 'జై తెలంగాణ' ఉద్యమం ఊపిరి పోసుకుంది. ఖమ్మం జిల్లా పాల్వంచలో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం (కేటీపీఎస్)లో తెలంగాణ ప్రజా పోరాటానికి అంకురార్పణ జరిగింది. ఇల్లందుకు చెందిన కొలిశెట్టి రామదాసు పాల్వంచ థర్మల్ విద్యుత్ కేంద్రంలో అన్యాయాలను వెలుగులోకి తెచ్చి ఉద్యమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ జిల్లాల్లో పర్యటించి ఉద్యోగులు, యువకులకు అవగాహన



కల్పించారు. అప్పటి నిరసనల్లో ఎందరో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసు కాల్పుల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. రోడ్లపైకి వచ్చిన విద్యార్థులను నిలువరించడం ఎవరి తరం కాలేదు. అప్పటి ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తేలేకపోయినా సమాజాన్ని చైతన్యపరిచింది. తెలంగాణ వారిని సంతృప్తి పరచడం కోసం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 8 సూత్రాల పథకాన్ని సూచించారు. అటు, తెలంగాణ ఉద్యమానికి ప్రతిస్పందనగా 1972లో 'జై ఆంధ్ర ఉద్యమం' ప్రారంభమైంది. ఈ క్రమంలో 1973లో కేంద్ర ప్రభుత్వం 6 సూత్రాల పథకం రూపొందించింది. ఈ క్రమంలో ఉమ్మడి ఏపీలోని అన్యాయానికి గురవుతున్నామనే అసంతృప్తి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి మొదలైంది. ఈ క్రమంలో 1990లో వరంగల్ రైతు కూలీ సంఘం బహిరంగ సభతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మళ్లీ ప్రారంభమైంది.

#### - ప్రత్యేక రాష్ట్రమే లక్ష్యంగా..



2001, ఏప్రిల్ 27న కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి (%=ా%) ఏర్పాటైంది. 'తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవసరమైతే గొంగళిపురుగును కూడా ముద్దాడుతాం' ఇది కేసీఆర్ అప్పటి ఫేమస్ డైలాగ్. మలి దశ ఉద్యమాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర సాధనం కోసం అలుపెరుగని పోరాటం చేశారు. ఈ ఉద్యమంలో తెలంగాణ సకలజనులతో పాటు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఎందరో ఉద్యమకారులు పోరాట ప్రతిఫలం ప్రత్యేక తెలంగాణ కళ సాకారమైంది. తన పదవులకు రాజీనామా చేసి 2001 సెప్టెంబర్‌లో జరిగిన ఉప ఎన్నికలో సిద్ధిపేట నుంచి కేసీఆర్ గెలుపుతో.. ప్రత్యేక రాష్ట్రం సాధన వ్యూహానికి పునాది పడింది.


? 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుతో వెళ్లి 26 మంది ఎమ్మెల్యేలు గెలుచుకున్నారు. అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ కరీంనగర్ వేదికగా తెలంగాణ ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రపతి ప్రసంగం, యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో ఈ అంశాన్ని చేర్చారు. తెలంగాణకు అనుకూలంగా 36 పార్టీలు లేఖలు ఇచ్చాయి.

? అనంతరం కాంగ్రెస్ తనను మోసం చేసిందని 2009 ఎన్నికల్లో టీడీపీ నాయకత్వంలో మహా కూటమితో పొత్తు పెట్టుకున్నారు. అప్పుడు కేవలం 10 చోట్లే గెలిచారు. 2009 సెప్టెంబర్‌లో అప్పటి సీఎం వైఎస్ మరణం తర్వాత.. అదే ఏడాది అక్టోబర్ 21న సిద్ధిపేటలో ఉద్యోగ గర్జన పేరుతో భారీ సభ నిర్వహించారు.

#### - నిరాహార దీక్ష - ఉద్యమంలో కీలక మలుపు

తెలంగాణ మలి దశ ఉద్యమానికి కీలక మలుపు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష. 2009 నవంబర్ 29న సిద్దిపేట కేంద్రంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తానన్న కేసీఆర్ ప్రకటనతో తెలంగాణలో మరో ఉద్యమం పురుడు పోసుకుంది. విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేసి నిమ్స్ తరలించినా అక్కడా దీక్ష కొనసాగించారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో' అనే నినాదంతో తెలంగాణ ఆందోళనలు, నిరసనలతో నిప్పులకొలిమిలా మారింది. దీంతో కేంద్ర దిగివచ్చింది. డిసెంబర్ 9న కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రకటన చేసింది.

#### - సంబురాలు - నిరసనలు



కేంద్ర ప్రకటనతో తెలంగాణలో సంబురాలు మొదలుకాగా.. ఆంధ్ర ప్రాంతంలో జై సమైక్యాంధ్ర ఉద్యమం ప్రారంభమైంది. రాజీనామాలు, నిరసనలతో హోరెత్తడంతో డిసెంబర్ 23న ప్రత్యేక రాష్ట్ర ప్రకటనను కేంద్రం పక్కన పెట్టింది. ఉమ్మడి ఏపీ పరిణామాలపై అధ్యయానానికి జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అన్ని రాజకీయ పక్షాలు, సంస్థలు ఏకమై 'తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ'గా ఏర్పాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని తీవ్రం చేశాయి. నిరుద్యోగుల సహాయ నిరాకరణ ఉద్యమం, మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, సాగరహారం, సమరదీక్ష, ఛలో అసెంబ్లీ వంటి నిరసనలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక ఘట్టాలు.

? తెలంగాణ రాజకీయ ఐకాస ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు, ఉద్యమకారులు 2011 ఫిబ్రవరి 17న ప్రారంభించి మార్చి 4 వరకూ 16 రోజుల పాటు సహాయ నిరాకరణ ఉద్యమం చేశారు. తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వ కార్యకలాపాలన్నింటినీ స్తంభింపచేశారు. ఉద్యోగుల పెన్ డౌన్, కార్మికుల టూల్ డౌన్, ఉపాధ్యాయుల చాక్ డౌన్ వాటితో పూర్తిగా స్తంభించిపోయింది.

? 2011 మార్చి 10న కేసీఆర్ 'మిలియన్ మార్చ్'కు పిలుపునిచ్చారు. హైదరాబాద్ దిగ్బంధనానికి పిలుపునివ్వగా ఉద్యమం రాజకీయ నేతల చేతుల్లోనుంచి ప్రజల చేతుల్లోకి వెళ్లినట్లయింది.? సకల జనుల సమ్మె - 2011 సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 24 వరకూ 42 రోజులు నిర్వహించిన సమ్మెతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించిపోయింది. హైదరాబాద్ మినహా తెలంగాణ జిల్లాలన్నింటిలోనూ అటెండర్ల దగ్గర నుంచి అధికారుల వరకూ అందరు ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సమ్మెలో పాల్గొన్నారు.? 2012 సెప్టెంబర్ 30న హుస్సేన్ సాగర్ - నెక్లెస్ రోడ్‌లో తెలంగాణ మార్చ్ నిర్వహించారు. ఆ తర్వాత సమరదీక్షతో ఉద్యమం మరో స్థాయికి వెళ్లింది. 2013, జూన్ 13న 'ఛలో అసెంబ్లీ' పిలుపుతో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు ముందడుగు పడింది. ఉద్యమాలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభించింది.

#### కల సాకారమైన వేళ

ఉద్యమాలు, ఎందరివో త్యాగాలు, పోరాటాలు, బలిదానాలు, నిరసనల తర్వాత పార్లమెంటులో 2014, ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదం పొందింది. 'ద బిల్ ఈజ్ పాస్‌డ్' అంటూ పార్లమెంటులో ప్రకటన తర్వాత ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడి కల, ఆకాంక్ష కళ్ల ముందు కదలాడాయనే చెప్పాలి. అనంతరం జూన్ 2, 2014న హైదరాబాద్ రాజధానిగా ప్రత్యేక తెలంగాణ అధికారికంగా ఏర్పాటైంది. ఇదే సమయంలో ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ సహా పదేళ్ల ఉమ్మడి రాజధానిగా కేంద్రం నిర్ణయించింది.

# రూ.700 కోట్ల గొర్రెల స్కామ్

**- మాజీ మంత్రికి చిక్కులు తప్పవా.?**

**- మాజీమంత్రి ఓఎస్డీ అరెస్ట్**

**- ఆయన విచారణపై సర్వత్రా ఉత్కంఠ**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ పథకం కింద గొర్రెలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ముందుగా వారిని కొంత మొత్తంలో డీడీల రూపంలో డబ్బులు వసూళు చేసి ఆ తర్వాత వారికి యూనిట్లు మంజూరు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించింది. ఈ మేరకు కేసులు నమోదు చేయగా.. ఏసీబీ విచారణను వేగవంతం చేసింది. గొర్రెల పంపిణీ స్కీంలో రూ. 700 కోట్ల అవినీతి జరిగినట్లు ఏసీబీ తాజాగా తేల్చింది. గొర్రెల పంపిణీ కేసులో కీలక నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ చందర్ నాయక్, అప్పటి పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. వీరిని విచారించిన తర్వాతే భారీ స్కామ్ జరిగినట్లు అధికారులు ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. అర్హులైన గొల్ల కురుమలకు బదులుగా ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి నిధులు మళ్లించినట్లు విచారణలో తేలింది. తొలుత సుమారు రూ.2.1 కోట్ల నగదు మళ్లించినట్లు ఫిర్యాదు రాగా ఏసీబీ విచారణలో స్కాం విలువ



రూ. 700 కోట్లుగా తేలింది. ఈ స్కామ్ కేసులో ఇప్పటి వరకు 10 మంది నిందితులను అధికారులు గుర్తించగా.. ఆరుగురిని అరెస్ట్ చేశారు. బ్రోకర్లు, ప్రైవేటు వ్యక్తుల నుంచి గొర్రెలు కొనాలని రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆఫీసర్లను రాంచందర్, కల్యాణ్ ఆదేశించినట్లు తేలింది. ఈ స్కామ్ కేసులో అప్పటి ప్రభుత్వంలోని కొందరు పెద్దల పాత్ర ఉన్నట్లు ఏసీబీ అనుమానిస్తుండగా విచారణలో తదుపరి ఎవరి పేరు బయటకు వస్తుందనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ విచారణలో వెల్లడించే అంశాలతో ఎవరి మెడకు ఉచ్చు బిగుస్తుందనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

## ఆచార్య దార్లకు దళిత విద్యార్థి సంఘం సన్మానం




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖలో గత మూడేళ్లుగా అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హెచ్ సియు దళిత విద్యార్థి సంఘం ( డి ఎస్ యు) శనివారం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉండడంతో పాటు, పరిశోధకులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని సభకు అధ్యక్షత వహించిన డి ఎస్ యు అధ్యక్షులు సిలపాక వెంకటాద్రి అన్నారు. ఒకవైపు అధ్యక్ష బాధ్యతలతో పాటు విద్యార్థులకు అందుబాటులో ఉంటూనే నిత్యం తన రచనలను కొనసాగించిన ఆచార్య దార్ల పరిశోధక విద్యార్థులకు ఆదర్శనీయులని కన్వీనర్ వేణు వ్యాఖ్యానించారు. పరిశోధకులు విద్యార్థుల సమస్యలను కూడా తెలిసి వారిని ఇబ్బంది పెట్టకుండా పోటీ పరీక్షలకు తయారవుతున్నా పరిశోధనలు మాత్రం పూర్తి చేయాలని ప్రోత్సాహించేలా చేసే సహృదయశీలి దార్ల వెంకటేశ్వరరావు అని ప్రధాన కార్యదర్శి ఈర్ల కమలాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.యు సభ్యులు రమేష్, పురుషోత్తం, రానా, భాస్కర్, బిరున్,కుమార్ రాజా, కిరణ్,నాగరాజు, మౌనిక, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో బయటపడ్డలో లొసుగులు




**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని 34 గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనుల నిర్వహణలో అనేక విషయాలు బయటపడ్డాయి. శనివారం మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల ఈజీఎస్ రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో నాటిన హరితహారం మొక్కల పైన పూర్తిస్థాయి సమీక్ష జరిగింది. హరితహారం మొక్కలకు నీటి సరఫరా చేసిన ట్యాంకుల వివరాల నమోదు విషయంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి.కొన్ని గ్రామపంచాయతీలలో పనుల నిర్వహణకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఫోటోలు చూపించకుండా దాటవేశారు. ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవని ఫిర్యాదులు వచ్చినట్లు రికార్డుల్లో పేర్కొన్నారు. కొన్నిచోట్ల కూలీల సంతకాలు తీసుకోకుండానే డబ్బులు చెల్లించారు.కొన్ని గ్రామాల్లో పని దినాలను నమోదు చేయకపోవడంతో కూలీలు డబ్బులు కోల్పోయారు. రికార్డుల్లో నమోదు చేసిన వివరాలు తప్పుల తడకగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ఒకరి జాబు కార్డు పై మరొకరు చేసినట్లు ఆధారాలు లభించాయి. ఈ సందర్భంగా ఆడిట్ అధికారులు మాట్లాడుతూ ఆడిట్లో అందరూ సహకరించారని అన్నారు. అవగాహన లోపం పని ఒత్తిడి వల్ల ఫీల్డ్ అసిస్టెంట్స్, కార్యదర్శులు కొన్ని పొరపాట్లు చేశారని అన్నారు. ఆడిటింగ్ లో అన్ని క్షుణ్ణంగా పరిశీలించామని అన్నారు. ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ చూసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు. మంథని మండలంలో మొత్తం 667 పనులు జరిగాయని తెలిపారు. ఉపాధి హామీ కూలీల ద్వారా 5,66,82,909, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 8,32,23,089, అడవి శాఖ ద్వారా 7,40,231 రూపాయల పనులు జరిగాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శరత్ కుమార్, ఏపీ డిబీ అమృత్ కుమార్, సత్యనారాయణ, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ కే. గణేష్, మంథని ఎంపీడీవో ఏ. పూర్ణచందర్ రావు, ఏపీఓ సదానందం, ఎస్ ఆర్ పి ప్రదీప్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డిఆర్పిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర తను నివాసం ఉన్న ఇంట్లో కళ్యాణి ఆత్మహత్య .



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామంలో పర్స వేన కళ్యాణి ఆమె వయస్సు 38 సంవత్సరాలు ఈ అమ్మాయికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు శనివారం తెల్లవారుజామున ఫ్యానుకు ఉరేసుకొని చనిపోయింది ఎందుకు చనిపోయిందో ఇంకా కారణాలు తెలియలేదు ఆర్థిక ఇబ్బందుల వల్లే చనిపోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ శవాన్ని పోస్టుమార్టంకు పంపించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## తిరుపతి టాస్క్ ఫోర్సు ఆవరణలోని అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం

**తిరుపతి** తిరుపతిలోని ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎస్టీఎఫ్) కార్యాలయం వెనుకవైపు ఉన్న అటవీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం 5.30గంటల సమయంలో అక్మస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అక్కడి చెట్లు కాలిపోసాగాయి. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్సు సిబ్బంది ఎస్పీ శ్రీనివాస్ కు సమాచారం అందజేశారు. ఆయన ఆదేశాలతో వెంటనే ఫైర్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న టాస్క్ ఫోర్సు సిబ్బంది మంటలను అదుపు చేస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పారు. దీంతో ఆస్తి, ప్రాణ నష్టాలు జరగలేదని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. అకస్మాత్తుగా మంటలు చెలరేగడానికి కారణాలపై విచారణ చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ మంటలకు బాధ్యులయి

## సంపాదకీయం

# ఉచిత హామీలు...అవినీతేనా

ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ప్రకటించే మేనిఫెస్టోపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో చేసే వాగ్దానాలు అవినీతి కిందకు రావని సుప్రీంకోర్టుపేర్కొంది. ఎన్నికల చట్టాలప్రకారం మేనిఫెస్టోలోని పథకాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేసినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎన్నికల వేళ మేనిఫెస్టో ప్రకటించడం అవినీతి చేయడంతో సమానమని పిటిషనర్ చేసిన వాదనను తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ వీకే విశ్వనాథన్ లతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ వాదన విచిత్రంగా ఉందని అభిప్రాయపడింది. తగిన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. కర్ణాటకలో గతేడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. చామరాజనగర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బీజెడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ గెలుపొందారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో అనేక హామీలు ప్రకటించింది. దీనిపై శశాకం జె శ్రీధర అనే వ్యక్తి స్థానిక హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు హామీలు అవినీతి కిందకే వస్తాయని పిటిషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన జమీర్‌పై అనర్హత వేటు వేయాలని కోరుతూ శశాంక శ్రీధర్ హైకోర్టును ఆశ్రయించారు.రాజకీయ పార్టీలు అధికారం చేపట్టేందుకు అలవిగాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని పిటిషన్‌లో ఆరోపించారు. వీటి కారణంగా ప్రజలు ప్రలోభాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇష్టారీతిన మేనిఫెస్టోలు, హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత వాటిని విస్మరిస్తున్నారని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ కారణంగా రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు కూడా అవినీతికి కిందకే వస్తాయని, వీటిపై తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.జరిపిన కర్ణాటక హైకోర్టు పిటిషనర్ వాదనలను తోసిపుచ్చింది. తాము అమలు చేయాలనుకుంటున్న విధానాల గురించి ఏదైనా పార్టీ ప్రకటించడాన్ని అవినీతిగా పరిగణించలేమని పేర్కొంది. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 కింద మేనిఫెస్టోను అవినీతిగా పరిగణించలేమని తెలిపింది. వాటిని సంక్షేమ విధానాలుగానే చూడాలని, ఆర్థికపరంగా అవి సరైనవేనా కాదా అనేది వేరే విషయమని అభిప్రాయపడుతూ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో శశాంక దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. కర్ణాటక హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం పార్టీల మేనిఫెస్టోల్లోని హామీలను ప్రజలు నమ్మితే ఎవరేం చేస్తారని ప్రశ్నించింది. మేనిఫెస్టోను అవినీతిగా పరిగణించలేమని పిల్‌ను తోసిపుచ్చింది.ఎన్నికల సమయంలో పార్టీ ప్రణాళికలను విడుదల చేయడం చట్టబద్ధమైనప్పటికీ వాటి అమలుకు నైతిక బాధ్యత వహించవలసిన అవసరం పార్టీలకు ఉండడం లేదు. అలవికాని హామీలు ఇవ్వడం, ఓటర్లను ప్రలోభ పెట్టడం, గెలిచాక నిలబెట్టుకోలేక పోవడం రివాజుగా మారింది. తమిళనాడులో ఉచిత చీరలు, ప్రెషర్ కుక్కర్లు, వాషింగ్ మిషన్లు, టెలివిజన్లతో ప్రారంభమైన 'రేబిడీ సంస్కృతి' నేడు దేశం అంతా విస్తరించింది. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు ఉచిత వాగ్దానాలకు బాగా అలవాటు పడ్డాయి. ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్లు, టికెట్ లేని బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, రుణమాఫీ, స్కూటీలు, లాప్టాప్ లు, తాళిబొట్లు, పెళ్లికి సహాయం, తదితర పేర్లతో ఓటర్లను ప్రలోభపెడుతున్న పార్టీలు ఆర్థికవ్యవస్థను అనారోగ్యానికి గురిచేస్తున్నాయి. రాజకీయ పార్టీలు నేడు ఉచితాలకు సంక్షేమ పథకాలకు మధ్య విభజన రేఖను చెరిపివేస్తున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతి ప్రజలకు రోజువారి కనీస సదుపాయాలు రాయితీ ధరతో సులభంగా పొందేందుకు ఇచ్చే సంక్షేమ పథకాలను, ఎలాంటి హేతుబద్ధత లేకుండా విలాసాలను కూడా అవసరాలుగా భ్రమింపజేస్తూ ఉచితంగా ఇస్తూ అవి సంక్షేమ పథకాలుగా పార్టీలు చెబుతున్నాయి. అధికారమే పరమావధిగా సరికొత్త ఉచిత హామీలు ఇవ్వడంలో పార్టీలు తమలో తామే పోటీపడుతున్నాయి. ఉచితాలు నిష్పక్షపాత ఎన్నికలు అనే భావనకు విఘాతంగా మారుతున్నాయి. ప్రజల డబ్బుని ఎగురవేసి ఓట్లు సంపాదించే మార్గాలుగా పార్టీలు ఉచితాలను తీర్చిదిద్దుతున్నాయి. ఉచిత విద్యుత్తు, ఉచిత రవాణా లాంటి దారి తెన్నులేని, ప్రణాళిక లేని పథకాలు ఆయా సంస్థలను నిర్వీర్యం చేసి మొత్తంగా మూసివేతకు దారి తీయవచ్చు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు రుణ భారం పెరిగి ప్రాధాన్య రంగాలపై తగిన నిధులను వెచ్చించలేకపోతున్నాయి. బడ్జెట్ పై ఒత్తిడి పెరగటం, విద్య, ఆరోగ్య రంగాలకు నిధుల కొరత, దేశ స్థూల ఉత్పత్తి సామర్థ్యం, ఆర్థిక సమతుల్యం దెబ్బ తినటం, వాంఛనీయం కాని వస్తు సేవల వినియోగం పెరగటం, వంటి నష్టాలు కలుగుతాయి. సంక్షేమం పేరుతో బడ్జెట్ లో సింహం భాగం ఖర్చు చేయడం వల్ల సామాజిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధి, ఆధునికీకరణ జరగకపోవడం, సమాజం వెనుకబాటుకు గురికావడం జరుగుతుంది.

ఉచితాలపై కమిటీ వేయాలి మేనిఫెస్టోలోని హామీలతో వనరుల వివరాల సమర్పణ తప్పనిసరి చేయడమే గాక, అమలు చేయని పార్టీల గుర్తింపును రద్దు చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఇవ్వాలి. ఉచితానుచితాలను నిర్ణయించేలా, ఉచితాలకు సంక్షేమ పథకాలకు మధ్య విభజన రేఖను గుర్తించేందుకు నిపుణుల కమిటీని నియమించాలి. రుణ భారం పెంచే ఆర్థికవృద్ధిని నష్టపరిచే ఉచితాలను రద్దు చేయాలి. ఈసీ అధికారాలపై గల పరిమితులను తొలగించాలి.

సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరంగా మారాలి గానీ, పార్టీలకు ఓట్ల వరంగా మారకుండా చూడాలి. రాజకీయ పార్టీల భవిష్యత్తును, అధికారాన్ని నిర్ణయిస్తున్న ఈ ఉచితాల వల్ల సానుకూల, వ్యతిరేక ఫలితాలు కలుగుతున్నాయి. సరైన ప్రణాళికతో ఉత్పాదకతను పెంచేలా పథకాలు ఉంటే ఆర్థిక అభివృద్ధికి దోహదకారి అవుతాయి. ఎంపిక చేసిన వస్తు సేవల ఉత్పత్తి పెరగటం, ఆదాయ అసమానతలు తగ్గటం, దీర్ఘకాలికంగా శ్రామిక శక్తి ఉత్పాదకత పెరగటం జరుగుతుంది. ప్రజలు పేదరికం నుంచి బయటపడడం, ప్రజలకు కనీస అవసరాలు తీర్చడం, మధ్యతరగతి వర్గాలు మిగిలిన డబ్బును పొదుపుకు మళ్ళించడం, దినసరి కూలీలకు భద్రత సమకూరటం, వృద్ధులు అసహాయులకు అపన్నహస్తం అందించటం, విద్య, వైద్య సదుపాయాల కల్పన వల్ల జీవన ప్రమాణం పెరిగి మానవ అభివృద్ధి జరుగుతుంది. ప్రజల వ్యక్తిగత ఆదాయాలు పెరిగి వస్తు వినియోగ సంస్కృతి పెరగటం, డిమాండ్ సప్లై చైన్లు పెరగటం, ఆదాయ వృద్ధి వల్ల స్థూల దేశీయ ఉత్పత్తి పెరగటం సంక్షేమ పథకాల ఉద్దేశమై ఉండాలి. కానీ ఇవాళ సంక్షేమమంటే 'ఓటు పథకం'గా మార్చేశారు.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.



**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%--29801040, 98485 40371





## 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.



**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# నాణ్యతలేని వాటర్ బాటిల్స్

**- "డబ్బే పరమావధిగా దోచుకుంటున్న కంపెనీలు**
**- ఇష్టానుసారంగా వినియోగదారులకు విక్రయం**
**- నాణ్యతా ప్రమాణాలు పాటించని వైనం.**
**తగ్గించిన వాటర్ బాటిల్స్ మందం.**
**- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంపెనీలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్**
**- పట్టించుకోని అధికారులు"**



(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)

నీటి ఎద్దడి సామాన్యులకు చుక్కలు చూపిస్తుంటే వాటర్ బాటిల్స్ కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తున్నది. మినరల్ వాటర్ బాటిల్ పేరుతో నాణ్యతలేని వాటర్ బాటిల్ వ్యాపారం జోరుగా సాగుతుంది. వేసవికాలం తాగు నీటి కటకట ఏర్పడి ప్రజలు దాహార్తితో అల్లాడుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వాటర్ బాటిల్ కంపెనీలు, అక్రమ మినరల్ వాటర్ వ్యాపారులు ఇష్టానుసారంగా ఎలాంటి నిబంధనలను పాటించకుండా బాటిల్ మందాన్ని తగ్గించి నాణ్యత లేకుండా వాటర్ బాటిల్ విక్రయిస్తున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. వీటివల్ల రోగాల బారిన పడే అవకాశాలు చాలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ బాటిల్ కంపెనీలు బాటిల్ మందాన్ని ప్రభుత్వా నియమ నిబంధనల కంటే చాలా వరకు తగ్గించి మరింత పల్చగా చేశారని, కెమికల్ మిక్సింగ్ లో సరైన అవగాహన లేక ఇష్టానుసారంగా కెమికల్స్ వాడడం మూలంగా శుద్ధి లేని నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ధనార్జనే లక్ష్యంగా కేవలం నీటి వ్యాపారమే లక్ష్యంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకం యంత్రాలతో తక్కువ పెట్టుబడితో నీటి శుద్ధి ప్లాంట్లు , వాటర్ బాటిల్ ఏర్పాటు చేసి విచ్చలవిడిగా దుకాణాల్లో విక్రయిస్తున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ అక్రమ దందా జోరుగా సాగుతుంటే అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని వాటర్ బాటిల్స్ కంపెనీ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించారా.? నీటిని శుద్ధి చేశారా.? అని పట్టించుకున్న పాపాను పోవడం లేదని ప్రజల ఆవేదన. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ బాటిల్స్ కంపెనీలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా ఒక్కోసారి మామూలుగా రసాయనాల మిశ్రమం చేసి డబ్బాల్లో నింపుతూ జనాలకు సరఫరా చేస్తున్నారు. సరైన పద్ధతిలో శుద్ధి చేయని 1 లీటర్ నీటిని రూ.20 లకు ఇతర కంపెనీల పేరుతో రూ. 50 వరకు ఒక లీటర్ బాటల్ ను విక్రయిస్తున్నారు. వాస్తవానికి ప్రమాణాలు మేరకు వాటర్ బాటిల్స్ నీటి తయారీ కంపెనీగా చలామణి అవ్వడానికి అనుమతి ఉంటుంది. కానీ కొన్ని గ్రామాల్లో, పట్టణాలలో అలాంటివేమీ లేకుండానే నీటి వ్యాపారం చేస్తున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలిపిన నాణ్యత లేకుండా వాటర్ బాటిల్ నీళ్ళు తాగడం వల్ల మూత్రపిండాలకు, కడుపుకు సంబంధించిన వ్యాధులు,కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనత వస్తాయని వైద్యులు చెపుతున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు మినరల్ వాటర్ బాటిల్స్ కంపెనీలపై తనిఖీలు చేసి ఈ మినరల్ వాటర్ మాఫియాల కంపెనీపై అధికారులకు ఉక్కు పాదం మోపి ప్రజలకు మంచి మందం గల బాటిల్స్ శుద్ధి చేసిన వాటర్, నాణ్యత కలిగిన బాటిల్స్ విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలుదారులు, ప్రజలు కోరుతున్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి





**రాయికల్ (ప్రశ్న న్యూస్ )** మండలం లోని వడ్డే లింగాపూర్ గ్రామానికి చెందిన హరీష్(29) అనే గీతా కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందాడు స్థానికుల వివరాల ప్రకారం హరీష్ కళ్ళు గీయడానికి తాటి చెట్టు ఎక్కాడు ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి అక్కడక్కడ మృతి చెందాడు కళ్ళు అమ్ముకొని జీవిస్తున్న హరీష్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మికులు కోరుతున్నారు. హరీష్ కుటుంబ సభ్యులను జగిత్యాల ఏరియా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

## యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి జయంతి ఉత్సవం



**యాదగిరగుట్ట(ప్రశ్న న్యూస్)** శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవ%శీ% లో భాగంగా విష్వక్సేన ఆరాధన, శ్రీ వాసుదేవ శుద్ధి పుణ్యాహ వాచనం, స్నపనము ఆరాధన,ఆంజనేయ స్వామి వారికి మన్య సూక్త పారాయణము తో పంచామృత సుగంధ, ద్రవ్యాలతో అభిషేకములు తదుపరి,



లక్ష నాగవల్లి దళ పత్రములతో క్షేత్రపాలకుడు కి సహస్రనామార్చన వేద పండితులు అర్చకులు పురోహితులు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు జరిపారు. అర్చకులు యాదాద్రి అనుబంధ ఆలయం పాతగుట్ట ఆలయం నందు కూడా యధావిధిగా ఉత్సవాల నిర్వహణ చేపట్టారు.

# గో.పిలను దూరం పెట్టిన టీడీపీ

**- కూటమిదే అధికారమని ప్రచారం**
**లబోదిబోమంటున్న వైనం**
**- టీడీపీలో చేరేందుకు క్యూ**
**కుదరదంటున్న నేతలు**
**- ఐదేళ్ల క్రితం చేసిన పనికి పశ్చాత్తాపం**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ఆవేళ సైకిల్ దిగి తప్పు చేశామా.? అనే అంతర్మథనం టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లిన నాయకులను ప్రతిక్షణం వేధిస్తోంది.రాజకీయ నాయకుల్లో ఒకే పార్టీని నమ్ముకొని బతికేవాళ్లు ఎక్కువ మంది ఉంటారు. పదవుల కోసం, వ్యాపారాలు వ్యాపకాలు కాపాడుకోవడం కోసం ప్రభుత్వం మారిన వెంటనే పాత కండువా పక్కన పడేసి కొత్త కండువా పంచన చేరేవాళ్లు కొం దరుంటారు. ఇలాంటి జంప్‌జిలానీలు పార్టీ అధికా రంలో ఉన్నంత వరకూ దర్పం వెలగబెట్టి.. ఆ పార్టీ పడవ కాస్త తొణికిసలాడితే ఠక్కున పక్క పార్టీలోకి దూకేస్తుంటారు. తమకు పదవులు ఇచ్చి ఆదరించిన పార్టీని నిస్సిగ్గుగా ఆడిపోసుకుంటారు. అయితే, ఈసారి మాత్రం సీన్ మారినట్లు కనిపిస్తోంది. 'గాలి'వా టాన్ని నమ్ముకొని పచ్చని కుటుంబానికి దూరమైన వాళ్లకు కంటిపై కునుకు ఉండడం లేదు. తప్పు చేశామా.? అనే అంతర్మథనంతో నలిగిపోతున్నారు. తమ రాజకీయ భవిష్యత్తు గాలిలో కలిసిపోయిందంటూ తొందరపడి సైకిల్ దిగిన వారిలో ఆవేదన కనిపిస్తోంది. ఇదే మాట తమ అంతరంగికుల వద్ద వెళ్లబోసుకుంటున్నారు. ఐదేళ్ల కిందట చేసిన పాపాన్ని సరిదిద్దుకునే మార్గా లను 'గో..పీ'లు వెతుక్కుంటున్నారు.

### -ఆనాటి పాపం..

ఐదేళ్ల క్రితం మాట వైసీపీ అధికారంలోకి వచ్చింది. పాలన దక్కడం ఆ పార్టీకి అదే తొలిసారి. అంతే తొలి రోజుల నుంచే కక్ష రాజకీయం, కుట్రలు, అరాచకాలు మొదలైపోయాయి. ఆ వాపును చూసి బలుపు అను కొని తమను అప్పటి వరకూ అక్కున చేర్చుకున్న పార్టీని కాదని ఫ్యాను కిందకు వెళ్లారు. అప్పటి వరకూ టీడీపీ ప్రభుత్వంలో పదవులు వెలగబెట్టిన వాళ్లు బులుగు కండువా కప్పుకొన్నారు. ఇప్పుడు అలాంటి వాళ్ల తలపట్టుకుంటున్నారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందు నుంచే 'గాలి' మారుతోందనే సంకేతాలు బలంగానే వెలువడ్డాయి. జనాల్లో చర్చ కూడా నడిచింది. సర్వేలు కూడా ఈసారి ఫ్యాను పని అయి పోయిందని వెల్లడించాయి. రాజకీయ విశ్లేషకులు, వైసీపీ తమకు రాజకీయ సలహాదారులుగా ఉపయోగించుకున్న వాళ్లు సైతం సైకిల్ జోరు పెరిగిందని విశ్లేషించారు. దీంతో టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన వాళ్ల వెన్నులో వణుకు బయలుదేరింది. చాలా మంది టీడీపీ సైకిలెక్కారు. మరి కొందరు ఎక్కే ప్రయత్నం చేసినా ఫలించలేదు.అధికారంలోకి వస్తే పదవులు దక్కించుకోవచ్చనుకొన్న గోడమీద పిల్లులను టీడీపీ ఈ సారి దూరం పెట్టింది. టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లిన నాయకుల వెంట నడిచిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు అయోమయంలో పడ్డారు. తమ భవిష్యత్తు ఏమిటంటూ వాపోతున్నారు.

### -నాయకుల రాయబారాలు..

వైసీపీలో చేరిన నాయకులు ఎంత వేగంగా చేరారో అంతే వేగంగా వెనక్కువచ్చేశారు.టీడీపీకి వైసీపీకి ఉన్న వ్యత్యాసాన్ని గమనించిన జంపు జిలానీలు ఫ్యాను పార్టీలో నిలదొక్కుకోలేకపోయారు. ఆ పార్టీలో ఇమడ లేక వెనక్కు వచ్చేశారు. అయితే అతి కొద్ది మంది మాత్రం ఉండిపోయారు.ఆ కొందరికి అసలు గౌరవం దక్కలేదు. సమావేశాల్లో తెల్లచొక్కా వేసుకొని లేనిపోని దర్పాన్ని ప్రదర్శించడం తప్ప ఒరిగిందేమీలేదు. సరైన పదవుల మాట అటుంచితే పార్టీలో గౌరవం దక్కలేదు. అదే సమయంలో అధికారంలో లేకపోయినా టీడీపీ తమ కుటుంబ సభ్యుల వంటి నాయకులు, కార్య కర్తలకు ఎక్కడా గౌరవం తగ్గకుండా చూసుకొంది. చంద్రబాబును జగన్ అక్రమంగా జైలుకు పంపిన ప్పుడు కూడా టీడీపీనే నమ్ముకొని ఉన్న వాళ్లలో ఎక్కడా స్థయిర్యం తగ్గలేదు. రాజమండ్రిలోనే మకాం వేసిన చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి రోజూ వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారు. వైసీపీ మాత్రం నాయకులతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయించింది. వైసీపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నుంచి గోడదూకిన వారికి పెద్దపీట మాట ఎలా ఉన్నా సముచిత స్థానం కూడా ఇప్పటి వరకూ వైసీపీలో దక్కలేదు.టీడీపీలో నగర, ఉన్నతస్థాయి పదవులు అనుభవించిన వారు కూడా వైసీపీ పంచన చేరారు. కార్పొరేటర్లుగా టీడీపీలో మంచి పేరు సంపాదించిన వాళ్లు కూడా ఫ్యాను గాలిని నమ్ముకున్నారు. ఇప్పుడు వారి రాజకీయ జీవితం కుడి తలో పడ్డ ఎలక మాదిరిగా తయారైంది. అటు వైసీపీ పెద్దలను గట్టిగా నిలదీయలేక.. ఇటు సొంత గూటికి చేరడానికి ముఖం చెల్లక సతమతమవుతున్నారు. ఏదో ఫొటోల్లో, వీడియోల్లో వైసీపీ నేతల వెనుక నిలబడడం తప్ప స్పష్టమైన బాధ్యతలు పార్టీ నుంచి లేకపోవడంతో మానసికంగా కుంగిపోతున్నారు. అప్పుడు తప్పు చేశా మనే భావన వారిలో కనిపిస్తోంది. కూటమి విజయం ఖామనే చర్చ బలంగా నడుస్తుండడంతో జంప్ జిలానీల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కొందరు ఇప్పటికే సొంత గూటికి రావడానికి రాయ బారాలు నడుపుతున్నారని సమాచారం. కానీ పదవులు ఇచ్చి ఆదరించినా వంచన చేసిన వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలో చేర్చుకోవడానికి వీల్లేదని అధికారంలో లేని రోజుల్లో పార్టీకి అండగా నిలిచిన నాయకులు కరాఖండిగా చెబుతున్నారు.

## నిబంధనల అమలులో కొంత ఆలస్యం

**భక్తులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోజూన్ 1 అనగా శనివారం నుంచి సంప్రదాయ దుస్తులు ధరించిన భక్తులను మాత్రమే ఆర్జిత సేవలో పాల్గొనేందుకు అనుమతిస్తామని గతంలో యాదాద్రి ఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించిన విషయం విధితమే. దానితో పాటు కొండ పైన పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ ను నిషేధిస్తామని తెలిపారు.ఈ నిబంధనల అమలులో కొంత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది.ఆలయానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులను ధరించడం, ప్లాస్టిక్ కు బదులు ప్రత్యామ్నాయ వస్తువుల వాడకంపై అటు భక్తులకు, ఇటు వ్యాపారులకు మరింత అవగాహన కల్పించడం అవసరమని అధికార వర్గాలు భావిస్తున్నాయి.



జూన్ 2వ తేదీన అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, నాయీబ్రాహ్మణులతో ప్లాస్టిక్ వ్యతిరేకంగా కొండ పైన అవగాహన ర్యాలీని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాధ్యమైనంత త్వరగా ఈ నిబంధనను అమలులోకి తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా శ్రీ త్రిపుర సుందరి హోమం

## లోక కళ్యాణం కోసం నిత్య హోమాలు







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) శ్రీ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో శ్రీ త్రిపుర సుందరి హోమం ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని మోతీ నగర్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లోని పతాంజలి బిల్డింగ్ నందు ఉన్న శ్రీ రాజేశ్వరి పీఠంలో భక్తుల మధ్య అమ్మవారికి అభిషేకం, నైవేద్యం, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ మనుషులకు వచ్చు ఆపదల కోసం ఉద్యోగాలలో అభివృద్ధి కోసం ఆరోగ్యం కోసం హోమాలు నిర్వహించడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని మన పూర్వీకులు, ఋషులు, మునులు, దేవతలు, రాజులు హోమాలు నిర్వహించి దేవి దేవతలను ప్రసన్నం చేసుకొని తమ కష్టాలను తీర్చుకునేవారని ప్రస్తుతం శ్రీ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ప్రజలకు సుఖశాంతులు మంచి ఆరోగ్యం కావాలని కోరుకుంటూ లోక కళ్యాణం కోసం భక్తుల కోరిక మేరకు హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా హోమాలు చేయించుకోవాలని ఆసక్తిగా ఉన్నవారు తమను సంప్రదిస్తే వాళ్ళ సమస్య పరిష్కారానికి సంబంధించిన హోమం నిర్వహించి సమస్య తీరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి బృందం పాల్గొన్నారు. హోమాల కోసం సంప్రదించవలసిన నంబర్ 9398787270.

# షర్మిలకు డిపాజిట్ సాధ్యమేనా

**కడప :** కడపలో వైఎస్ షర్మిల ఓడిపోతున్నారా? కనీసం డిపాజిట్లు దక్కే ఛాన్స్ లేదా? వైయస్ అభిమానులు ఆమెను ఆదరించలేదా? వివేకానంద రెడ్డి హత్య అంశం వర్కౌట్ కాలేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొన్ని కేంద్ర సంస్థల సర్వేల్లో ఇదే తేలినట్లు తెలుస్తోంది. కడప నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు షర్మిల. ప్రధానంగా వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని ప్రస్తావిస్తూ కడప జిల్లా ప్రజలకు ఓట్లు అడిగారు. కొంగు చాచిమరి న్యాయం చేయాలని కోరారు. అటు సునీత సైతం తన తండ్రిని హత్య చేయించిన వారికి ఓటు వేయొద్దని.. షర్మిలకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైయస్ విజయమ్మ సైతం తన కుమార్తెను ఆదరించాలని ఒక ప్రత్యేక వీడియో విడుదల చేశారు. కానీ ఇవేవీ వర్కౌట్ కాలేదని కేంద్ర సర్వే సంస్థలు తేల్చడం విశేషం.వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి నిందితుడు అని.. రాజకీయ అవసరాల కోసమే హత్య చేయించాడని షర్మిల తో పాటు సునీత ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో వైయస్ కుటుంబంలోనే చీలిక వచ్చింది. కాంగ్రెస్ పార్టీ పగ్గాలు తీసుకున్న షర్మిల.. రాజకీయంగా ఎదిగేందుకు తనకు ఇదో అవకాశం అని భావించారు. ఎంపీగా పోటీ చేస్తే.. ప్రజల్లో సెంటిమెంటు రగిలించి విజయం సాధించవచ్చు అని అంచనా వేశారు. ఒకవైపు ప్రత్యక్షంగా ప్రచారం చేయడంతో పాటు సునీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తన తండ్రిని ఎలా హత్య చేశారో వివరించే ప్రయత్నం చేశారు. అయితే ఇంత చేసినా కడప ప్రజలు పెద్దగా చలించలేదని తెలియడం ఆందోళన కలిగిస్తోంది. పైగా షర్మిలకు డిపాజిట్లు వచ్చే అవకాశం కూడా లేదని తెలియడం ఆమె అభిమానులను కలవరపాటుకు గురిచేస్తోంది.జాతీయస్థాయి సర్వేల్లో కడపలో అవినాష్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని తెలియడం విశేషం. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి అరకు అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వస్తుందని.. ఆ తరువాత స్థానం కడప దేనని.. అత్యధిక మెజారిటీతో అవినాష్ రెడ్డి గెలవబోతున్నారని ఈ సర్వేలు తేల్చడం విశేషం. అదే జరిగితే వివేకానంద రెడ్డి హత్య అంశం పక్కకు వెళ్లిపోయినట్టే. కడప ప్రజలు పట్టించు కోనట్టే. ఒకవేళ జగన్ మరోసారి అధికారంలోకి వస్తే.. వివేకానంద రెడ్డి హత్య అంశం అనేది వినిపించదు. అటు షర్మిలను సైతం కాంగ్రెస్ పార్టీ పట్టించుకోదు. ఆమె పరపతిఅమాంతం పడిపోనుంది. ఒకవేళ జగన్ అధికారంలోకి రాకుంటే మాత్రం షర్మిల బయటపడినట్టే. ఆమెను చంద్రబాబు పావుగా వాడుకుంటారు. జగన్ పై రివెంజ్ తీర్చుకునేందుకు ఆమెను ప్రయోగిస్తారు. అందుకే ఏపీలో గెలుపోటములను బట్టి షర్మిల పాత్ర ఉండనుంది.

# బొత్స మినహా మంత్రుల సైలెన్స్

**విజయనగరం :** ఈ ఎన్నికల్లో గెలుపు మాదే అంటూ వైసీపీ ధీమాతో ఉంది. సీనియర్ మంత్రి బొత్స లాంటి వారు అయితే విశాఖ నగరంలో జూన్ 9న జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని ప్రకటించారు. అంతవరకు ఓకే కానీ. మిగతా మంత్రుల ప్రకటనలు చూస్తుంటే వైసీపీ గెలుపు అంత ఈజీ కాదని తెలుస్తోంది. సాధారణంగా విపక్షంలో ఉన్నవారు రీపోలింగ్ ను కోరుతారు. కానీ ఈసారి మాత్రం నేరుగా మంత్రులే రీ పోలింగ్ కు డిమాండ్ చేయడం గమనించాల్సిన విషయం. గత ఎన్నికల సమయంలో అప్పటి టిడిపి మంత్రులు ఇదే తరహా ప్రకటనలు చేశారు. కానీ ఆ ఎన్నికల్లో ఓటమి ఎదురైంది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంటుందా? అన్న అనుమానాలు అయితే కలుగుతున్నాయి.నెల్లూరుకు చెందిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఇదే తరహా ఆరోపణలు చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ కూటమికి సహకరించారని.. ఎన్నికల నిర్వహణలో వారికి సాయమందించారని ఆరోపణలు చేశారు.నెల్లూరులో వైసీపీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఎన్నికలకు ముందు ఇక్కడ వైసిపి కీలక నేతలంతా టిడిపి బాట పట్టారు. ఎన్నికల్లో టిడిపి నేతలు సమన్వయంతో పని చేశారు. ముఖ్యంగా వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపిలో చేరడం, ఎంపీ అభ్యర్థి కావడంతో ఒక రకమైన క్లిష్ట పరిస్థితిని వైసీపీ ఎదుర్కొంది. ఇప్పుడు నేరుగా సిట్టింగ్ మంత్రి జిల్లా కలెక్టర్ పై ఆరోపణలు చేయడంతో ముందే చేతులెత్తేశారన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.మరో మంత్రి అంబటి రాంబాబు అయితే ఏకంగా రీపోలింగ్కు డిమాండ్ చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో టిడిపి రిగ్గింగ్ చేసిందని ఆరోపిస్తూ ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా ఏకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కానీ న్యాయస్థానం ఆ పిటిషన్ ను కొట్టేసింది. ఇక్కడ సైతం మంత్రి అంబటి రాంబాబు ముందే చేతులెత్తేసారన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ఉన్నాయి. పూర్తి ఎలక్షన్ కమిషన్ టిడిపి కూటమికి సహకరించిందని ఆయన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని అయితే నిట్టూర్పు మాటలతో ఎలక్షన్ కమిషన్ తో పాటు యంత్రాంగంపై నిందలు వేశారు. మంత్రి రోజా లాంటి వారు అయితే పోలింగ్ నాడు మధ్యాహ్నానికే సొంత పార్టీ శ్రేణులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు తనను ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరిగిన తర్వాత మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం ఏపీలో అధికారంలోకి వచ్చేది తామేనని ధీమాతో ఉన్నారు. జూన్ 9న విశాఖలో జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని కూడా ప్రకటించారు. విజయనగరం జిల్లాలో తొమ్మిది తొమ్మిది స్థానాలు స్వీప్ చేస్తామని కూడా ధీమా కనబరిచారు. అయితే బొత్సలో ఉన్న ధీమా మిగతా మంత్రుల్లో కనిపించకపోవడం ఆశ్చర్యకరం. ఇదే వైసీపీ శ్రేణుల్లో ఒక రకమైన అనుమానానికి కారణం

# ముదురుతున్న పోస్టల్ బ్యాలెట్ వివాదం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల వివాదం నానాటికి ముదురుతోంది. రాష్ట్రంలో తొలిసారిగా భారీ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. ఎన్నికల సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో బ్యాలెట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. ప్రతి పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోలు సంతకం చేయాల్సి ఉండగా, కొందరు చేయలేదు. దీంతో ఆర్వో సంతకం లేకపోయినా, ఆర్వో సీల్ లేకపోయినా వాటిని కూడా లెక్కించాలని కోరుతూ ఎన్డీఏ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈసీ.. ఆర్వో సంతకం, సీల్ లేని వాటిని కూడా లెక్కించాలని ఆదేశాలిచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్‌పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈసీ నిర్ణయంపై అధికార వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. ఎన్డీఏ నేతల విజ్ఞప్తి తర్వాత ఈసీ నిబంధనలు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు. గెజిటెడ్ అధికారం సంతకం పెట్టి స్టాంప్ వేయాలని గతంలో చెప్పారని, ఇప్పుడు కొత్తగా స్టాంప్ వేయకపోయినా సరే ఆమోదించాలని ఎలా చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన ఆదేశాలు గొడవలకు దారి తీసే అవకాశం ఉందని, ఈ నిబంధనలపై పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇక కౌంటింగ్ కేంద్రాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్ని యుద్ధాలు చూడాల్సి ఉంటుంది. అభ్యంతరాలతో ఓట్ల లెక్కింపు అంత సులువుగా, వేగంగా జరగదనే వాదన వినిపిస్తోంది.సాధారణంగా ఓట్ల లెక్కింపు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ పూర్తయిన తరువాత ఈవీఎం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, కంట్రోల్ యూనిట్ లెక్కింపునకు 30 నిమిషాల సమయం ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను వేర్వేరుగా లెక్కించినా ఫలితాలు లెక్కింపు వేగంగా చేపట్టడం అంత సులువు కాదు. అధికారుల లెక్కల ప్రకారం ఈవీఎంలు ఒక్కో రౌండు లెక్కించడానికి సగటున 25 నిమషాల సమయం పట్టవచ్చు. కొన్ని రౌండ్లు 25 నిమిషాలలోపే పూర్తయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గం ఈవీఎంల లెక్కింపునకు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది. మధ్యాహ్నం భోజన విరామం ఒక గంట సమయం తీసివేస్తే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కంట్రోల్ యూనిట్ల లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు నుంచి మూడు గంటలు సమయం పడితే రాత్రి 11 గంటలకు కూడా లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో హోరాహోరీ పోటీ ఉండే అవకాశం ఉండడంతో వాటిలో చివరి రౌండు ముగిసే వరకు ఫలితం తేలని పరిస్థితి ఉంటుంది. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి చేసి తుది ఫలితాలు రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది.

పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ (కేఆర్సీ) అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉందని సూర్యనారాయణ డిమాండ్ చేశారు

# ఏపీలో కూటమిదే పీఠం

## - అన్ని ఎగ్జిట్ పోల్స్ కూటమి వైపు మొగ్గు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు దేశవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎన్డీఏ కూటమి ఓ వైపు, వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ మరో వైపు హెూరాహెూరీగా పోరాడారు. అదే సమయంలో జగన్ మోహన్ రెడ్డి సోదరి షర్మిల కాంగ్రెస్ తరపున తన పార్టీని బలంగా నిలబెట్టేలా తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రజలు ఎవరి వైపు ఉన్నారో తెలుసుకునేందుకు ఎగ్జిట్ పోల్ నిర్వహించారు. ఆ ఎగ్జిట్ పోల్‌లో ఊహించని అంచనాలు వెలువడ్డాయి. దేశంలోని అత్యంత ఎక్కువ యాక్యురసీ ఉన్న ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ వెల్లడిస్తూ వస్తున్నాయి. ఈ సారి కూడా ప్రజా నాడిని పూర్తి స్థాయిలో అంచనా వేసేందుకు ప్రయత్నించాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం ఖాయమని అంచనా వెల్లడయింది. ముందుగా ఓటు షేర్ ఏ ఏ పార్టీలకు ఎంత వచ్చిందో చూద్దాం. ఏపీలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి అత్యధికంగా 52.9 శాతం ఓట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. తర్వాత వైఎస్ఆర్‌సీపీకి 41.7 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే వైఎస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని కొంత మెరుపరిచారు. గత ఎన్నికల్లో ఒక్క శాతం కన్నా తక్కువే ఓట్లు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ సారి మెరుగైన ఓట్లు సాధించబోతోంది. ఈ సారి 3.3 శాతం ఓట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్ వెల్లడించాయి. ఇతరులు 2.1 శాతం ఓట్లు సాధించే అవకాశాలు ఉన్నాయి.

సీట్ల ప్రకారం చూస్తే 52.9 శాతం ఓట్లు సాధిస్తున్న ఎన్డీఏ కూటమి ఆటోమేటిక్ గా స్వీప్ చేయంగా కనిపిస్తోంది. మొత్తం ఇరవై ఐదు లోక్ సభ సీట్లలో 21 నుంచి 25 సీట్లు కూటమి పార్టీలు సాధించే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ఆర్‌సీకి 0 నుంచి 4 సీట్ల వరకూ వచ్చే అవకాశం ఉంది. అంటే వైఎస్ఆర్‌సీపీ ఖచ్చితంగా గెలిచే లోక్ సభ సీటు ఒక్కటి కూడా లేదని కొన్ని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. ఈ లోక్ సభ సీట్ల నిష్పత్తిలోనే అసెంబ్లీ సీట్లను కూడా కూటమే ఎక్కువగా గెలుచుకునే అవకాశాలు ఉంటాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.



# ముదురుతున్న పోస్టల్ బ్యాలెట్ వివాదం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల వివాదం నానాటికి ముదురుతోంది. రాష్ట్రంలో తొలిసారిగా భారీ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. ఎన్నికల సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో బ్యాలెట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. ప్రతి పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోలు సంతకం చేయాల్సి ఉండగా, కొందరు చేయలేదు. దీంతో ఆర్వో సంతకం లేకపోయినా, ఆర్వో సీల్ లేకపోయినా వాటిని కూడా లెక్కించాలని కోరుతూ ఎన్డీఏ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈసీ.. ఆర్వో సంతకం, సీల్ లేని వాటిని కూడా లెక్కించాలని ఆదేశాలిచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్‌పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈసీ నిర్ణయంపై అధికార వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. ఎన్డీఏ నేతల విజ్ఞప్తి తర్వాత ఈసీ నిబంధనలు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు. గెజిటెడ్ అధికారం సంతకం పెట్టి స్టాంప్ వేయాలని గతంలో చెప్పారని, ఇప్పుడు కొత్తగా స్టాంప్ వేయకపోయినా సరే ఆమోదించాలని ఎలా చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన ఆదేశాలు గొడవలకు దారి తీసే అవకాశం ఉందని, ఈ నిబంధనలపై పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇక కౌంటింగ్ కేంద్రాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్ని యుద్ధాలు చూడాల్సి ఉంటుంది. అభ్యంతరాలతో ఓట్ల లెక్కింపు అంత సులువుగా, వేగంగా జరగదనే వాదన వినిపిస్తోంది.సాధారణంగా ఓట్ల లెక్కింపు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ పూర్తయిన తరువాత ఈవీఎం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, కంట్రోల్ యూనిట్ లెక్కింపునకు 30 నిమిషాల సమయం ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను వేర్వేరుగా లెక్కించినా ఫలితాలు లెక్కింపు వేగంగా చేపట్టడం అంత సులువు కాదు. అధికారుల లెక్కల ప్రకారం ఈవీఎంలు ఒక్కో రౌండు లెక్కించడానికి సగటున 25 నిమషాల సమయం పట్టవచ్చు. కొన్ని రౌండ్లు 25 నిమిషాలలోపే పూర్తయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గం ఈవీఎంల లెక్కింపునకు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది. మధ్యాహ్నం భోజన విరామం ఒక గంట సమయం తీసివేస్తే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కంట్రోల్ యూనిట్ల లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు నుంచి మూడు గంటలు సమయం పడితే రాత్రి 11 గంటలకు కూడా లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో హోరాహోరీ పోటీ ఉండే అవకాశం ఉండడంతో వాటిలో చివరి రౌండు ముగిసే వరకు ఫలితం తేలని పరిస్థితి ఉంటుంది. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి చేసి తుది ఫలితాలు రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది. పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ (కేఆర్సీ) అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉందని సూర్యనారాయణ డిమాండ్ చేశారు


# పాపం.. జవహర్ రెడ్డి

**విజయవాడ :**ఏపీ సిఎస్ జవహర్ రెడ్డి సీనియర్ ఐఏఎస్ అధికారి. దాదాపు అన్ని ప్రభుత్వాల్లో ఆయన పనిచేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా ఉండేవారు. అటు రాజకీయాలకు అతీతంగా నడుచుకునేవారు. కానీ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వన్ సైడ్ అయ్యారు. జగన్ సర్కార్ కు అనుకూలంగా వ్యవహరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో వివాదాస్పద నిర్ణయాల్లో భాగస్వామ్యం అయ్యారు. ఇప్పుడు పదవీ విరమణ ముందు అవే వివాదం అవుతున్నాయి. మున్ముందు ఆ కేసులు వెంటాడే అవకాశాలు కనిపిస్తున్నాయి.మరో నెల రోజుల్లో సి ఎస్ జవహర్ రెడ్డి పదవీ విరమణ చేయనున్నారు. కానీ ఇప్పుడు ఆయనపై ఎన్నో రకాల ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా విశాఖ, విజయనగరం జిల్లాల్లో అసైన్డ్ భూముల కొనుగోలు వెనుక తన కుమారుడి పాత్ర ఉందని ఆరోపణలు వస్తున్నాయి. అప్పట్లో సి ఎస్ జీవో జారీ వెనుక ఉన్న తతంగం కొంతమంది అధికారులకు తెలుసు. కానీ వారంతా సిఎస్ కు అస్మదీయులే. అయితే ఎక్కడో తేడా కొట్టింది. వారు ఇప్పుడు విపక్షాలకు సమాచారం ఇచ్చారు. పూర్తి ఆధారాలను అందించారు. అప్పటినుంచి సి ఎస్ జవహర్ రెడ్డి చుట్టూ వివాదం అలుముకుంది. నేరుగా సిఎస్ పైనే విమర్శలు చేయడం ప్రారంభించారు. దీంతో పదవీ విరమణ ముందు జవహర్ రెడ్డి ఆత్మరక్షణలో పడ్డారు. కానీ తాను ఇన్నాళ్లు నమ్ముకున్న వైసిపి నేతల నుంచి కూడా ఆశించిన సహకారం ఆయనకు అందడం లేదు.సిఎస్ జవహర్ రెడ్డి తన కుమారుడికి మంచి వ్యాపార జీవితం ఇవ్వాలని భావించారు. సగటు తండ్రిగా అది తప్పులేదు. ముందుగా ఆయనను మైనింగ్ వ్యాపారం లోకి దించారు. తరువాత ఇప్పుడు భూముల కొనుగోలు వ్యవహారం అప్పగించారు. అయితే సీఎస్ గా బాధ్యత తీసుకున్న నాటి నుంచే జగన్ సర్కారుకు వీర విధేయుడుగా మారిపోయారు అన్న ఆరోపణ ఆయనపై ఉంది. పైగా వైసీపీ అంటేనే వ్యాపారాలకు అనుకూలం అన్న పేరు ఉంది. దీంతో అడ్డగోలు జీవోలతో వైసీపీ నేతలకు సహకరించారన్న ఆరోపణ కూడా ఆయనపై ఉంది. ఈ తరుణంలో తన కుమారుడి కోసం ప్రభుత్వపరంగా సిఎస్ జవహర్ రెడ్డి సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. మరో నెలలో పదవీ విరమణ పొందుతుండగా ఈ తరహా ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖ జిల్లాలో దళితుల భూములను సిఎస్ జవహర్ రెడ్డి కుటుంబం కొల్లగొట్టింది అని జనసేన నుంచి ఆరోపణలు వచ్చాయి. విశాఖకు చెందిన ఆ పార్టీ కార్పొరేటర్ మూర్తి యాదవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై జవహర్ రెడ్డి నొచ్చుకున్నారు. మూర్తి యాదవ్ క్షమాపణలు చెప్పాలని.. లేకుంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. అయితే ఇప్పుడు ఉత్తరాంధ్రలో విలువైన భూములను జవహర్ రెడ్డి కుటుంబం కారు చౌకగా కొట్టేసిందని టిడిపి నాయకులు ఆరోపించడం ప్రారంభించారు. దీంతో సిఎస్ జవహర్ రెడ్డి ఆత్మరక్షణలో పడిపోయారు. టిడిపి నేతల ఆరోపణల కంటే.. వైసీపీ నుంచి ఆశించిన స్థాయిలో సాయం దక్కకపోవడంతో ఆయన మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది.వాస్తవానికి జవహర్ రెడ్డి సీనియర్ ఐఏఎస్ అధికారి.

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనలేని ప్రాధాన్యం దక్కుతూ వస్తోంది. తొలుత టీటీడీలోకి జగన్ జవహర్ రెడ్డిని తీసుకున్నారు. కోవిడ్ వంటి క్లిష్ట సమయంలో వైద్య ఆరోగ్య శాఖలో జవహర్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారు. ఆయనకు కీలక పదవి కట్టబెట్టారు జగన్. ఒకవైపు వైద్య ఆరోగ్యశాఖలో సేవలందిస్తూనే.. టీటీడీని మాత్రం విడిచిపెట్టలేదన్న విమర్శ జవహర్ రెడ్డి పై ఉండేది.

అటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎంతోమంది సీనియర్లు బరిలో ఉండగా? జగన్ మాత్రం జవహర్ రెడ్డి ని ఎంపిక చేశారు. అస్మదీయ అధికారిగా జవహర్ రెడ్డి నిలిచారన్నది యంత్రాంగంలో ఉన్న ఆరోపణ. జగన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నా అడ్డు చెప్పలేని పరిస్థితి ఆయనది.

# వజ్రాలా... రంగు రాళ్లు

**కర్నూలు :** ఒక్కోసారి మీడియా చేసే ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. ఇటువంటి ప్రచారంతోనే ఇప్పుడు ప్రజలు వజ్రాల బాటపట్టారు. నదులు, పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. ముఖ్యంగా కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో, కర్నూలు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో వజ్రాల వేట కొనసాగుతోంది. ప్రజలు తమ పనులను మానుకొని మరి ఈ వజ్రాల కోసం వెతుకులాట ప్రారంభించడం ఆందోళన కలిగిస్తోంది.అయితే అవి వజ్రాలు కాదు.. రంగు రాళ్లు అని తెలుస్తోంది.సాధారణంగా వర్షాలు పడినప్పుడు.. భూమి మీద ఉండే కొన్ని రాళ్లు మట్టిని వదిలించుకుంటాయి. అందంగా కనిపిస్తాయి. అందులో అరుదైన రంగు రాళ్లు బయటపడతాయి. అవి బంగారు ఆభరణాల తయారీలో కీలకంగా ఉంటాయి. అందుకే వాటికి విపరీతమైన ధర. కర్నూలు జిల్లాలో ఒకరిద్దరకు దొరికినవి రంగురాళ్లే. కానీ అక్కడ వజ్రాలు దొరుకుతున్నాయని.. వాటి విలువ లక్షల్లో ఉంటుందని మీడియా ప్రచారం చేస్తుంది. అది నమ్మిన రైతులు తమ పనులు మానుకొని.. పొలాల్లో సైతం వెతుకులాట ప్రారంభించారు. అదేపనిగా జల్లెడ పడుతున్నారు. సామాన్యులు సైతం నదులు, పొలాల్లో వజ్రాల వేట కొనసాగిస్తుండడం విశేషం.వందలాదిమంది ఈ వజ్రాల కోసం వెతుకులాట సాగిస్తున్నారు. కానీ ఒక నలుగురు, ఐదుగురుకు మాత్రమే ఇవి దొరుకుతుంటాయి. అవి కూడా వేలల్లోనే ఉంటాయి. కొంతమంది వ్యాపారులు అక్కడికి వచ్చి కొనుగోలు చేస్తారు. వారికి సైతం అవి రంగురాళ్లే అని తెలుసు. కానీ వజ్రాలు అని ప్రచారం చేస్తే.. వెతుకులాట ఎక్కువగా జరుగుతుందని.. వ్యాపారం చేసుకోవచ్చని వారు నోరు మెదపరు. వజ్రాలు గానే పరిగణిస్తుంటారు. అయితే రంగురాళ్ల వెతుకులాట పుణ్యమా అని.. వ్యవసాయ పనులకు కూలీలు దొరకని పరిస్థితి కర్నూలు జిల్లాలో నెలకొంది. అటు చాలామంది ఉపాధి పనులకు సైతం దూరమై.. అదే పనిగా వజ్రాల వేట సాగిస్తున్నారు.

# ఫిదా అవుతున్న జనసేన

**కాకినాడ :** ఏపీలో కీలక నియోజకవర్గం పిఠాపురం. అందరి దృష్టి ఆ నియోజకవర్గంలో పైనే ఉంది. పవన్ కళ్యాణ్ పోటీ చేయడమే అందుకు కారణం. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేశారు పవన్. కానీ ఓటమి ఎదురైంది. ఈసారి మాత్రం ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలని పవన్ భావించారు. కాపు సామాజిక వర్గంతో పాటు మెగా అభిమానులు అధికంగా ఉండే పిఠాపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. పవన్ తరఫున సినీ ప్రముఖులు వచ్చి ప్రచారం చేశారు. మెగా కుటుంబం మొత్తం తరలివచ్చింది. అయితే అందరికంటే మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ వర్మ పవన్ గెలుపు కోసం అహోరాత్రులు శ్రమించారు. ఎన్ని రకాల ఒత్తిళ్లు వచ్చినా తట్టుకొని పనిచేశారు. పవన్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని కూడా శపథం చేశారు.వాస్తవానికి పిఠాపురంలో వర్మకు గట్టిపట్టు ఉంది. గతంలో ఆయనకు టిక్కెట్ రాకపోతే ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలుపొందారు.

గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. తప్పకుండా గెలుస్తానని ధీమాతో ఉన్నారు. సరిగ్గా ఇదే సమయంలో పొత్తులో భాగంగా జనసేనకు సీటు కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు భగ్గుమన్నారు. వర్మ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారని ప్రచారం కూడా జరిగింది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే చంద్రబాబు వర్మను పిలిచారు. ప్రత్యేకంగా చర్చించారు. దీంతో వర్మ మెత్తబడ్డారు. ఆ మరుసటి రోజు నుంచి పవన్ కోసం ప్రచారం ప్రారంభించారు.అయితే వర్మను ఇండిపెండెంట్ గా పోటీ చేయించేందుకు, లేకుంటే వైసీపీలో చేర్పించేందుకు అధికార పార్టీ చాలా రకాలుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. వందల కోట్లు ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకోసం వైసిపి ప్రయత్నించిందని చెప్పుకొచ్చారు. వందల కోట్ల రూపాయలు సైతం ఆఫర్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ వర్మను కొనుగోలు చేసే శక్తి ఎవరికీ లేదని తేల్చి చెప్పారు. తనకు ఇద్దరు అధ్యక్షులని.. ఒకరు చంద్రబాబు, మరొకరు పవన్ కళ్యాణ్ అని చెప్పుకొచ్చారు. పవన్ కోసం తన భార్య, కుమారుడు సైతం ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన బావమరిదికి ముఖ్యమైన ఆపరేషన్ జరిగిందని..ఇటువంటి సమయంలో పిఠాపురం నియోజకవర్గాన్ని విడిచిపెడితే తప్పుడు సంకేతాలు వెళతాయని తాను వెళ్లలేదన్నారు. చంద్రబాబు ఆదేశాలు తనకు కీలకమని.. పవన్ గెలుపు కోసం కృషి చేయడం ఆనందంగా ఉందని వర్మ చెబుతున్నారు. అయితే వర్మ కామెంట్స్ కు జనసైనికులు ఫిదా అవుతున్నారు. నేరుగా ఫోన్ చేసి అభినందనలు తెలుపుతున్నారు.

# ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా మనమే

## ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందన్న కృతిశెట్టి



శర్వానంద్, కృతి శెట్టి జంటగా వస్తున్న సినిమా 'మనమే' జూన్ 7న విడుదలవుతోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు, నిర్మాత టిజి విశ్వప్రసాద్. ఈ నేపధ్యంలో కథానాయకురాలు కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటి వరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటివరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్ గా వుంటుంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ శ్రీరామ్ గారిని ఇంత స్ట్రిక్ట్ గా వుంటుందా?! అని చాలా సార్లు అడిగాను. ఆయన అంత స్ట్రిక్ట్ గా కావాలని చెప్పారు. ఆయన విజన్‌ని ఫాలో అయ్యాను. పర్శనల్ గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్ గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. శర్వానంద్ గారు వన్ అఫ్ ది బెస్ట్ పెర్ఫార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్ పీరియన్స్ కనిపించింది. ఇందులో నాకు ఓ ఫేవరట్ సీన్ వుంది. ఆ సీన్ కోసం చాలా వెయిట్ చేశాను. ఎలా చేయాలో అని చాలా అలోచించాను. కానీ శర్వానంద్ గారు చాలా కాజ్యువల్ గా వచ్చి ఆ సీన్ ని ఒక్క నిమిషంలో అద్భుతంగా ఫినిష్ చేశారు. నేను స్టన్ అయిపోయాను. శర్వానంద్ గారు పెర్ఫార్మెన్స్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంటుంది. అందులో ఒక బేబీ కూడా వుంది. బేబీ తో షూట్ చేయడం అంత ఈజీ కాదు. అయితే శర్వానంద్ గారు చాలా బ్యూటీఫుల్ గా హ్యాండిల్ చేశారు. 'మనమే' స్ట్రాంగ్ ఎమోషన్ కనెక్ట్ వున్న ఎంటర్ టైనింగ్ ఫిల్మ్. ఇందులో వండర్ ఫుల్ కిడ్, పేరెంట్ ఎమోషన్ వుంది. అది గ్లోబల్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా మా ముగ్గురి క్యారెక్టర్స్ చుట్టూ వుంటుంది. అందుకే మనమే అనే పేరు పెట్టాం. ఇది పెర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రతి సీన్ లో ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.సక్సెస్ ఫెయిల్యూర్ మన చేతిలో వుండదు. మన చేతిలో లేని విషయాలు గురించి ఎక్కువగా ఆందోళన చెందకూడదని ఈ ప్రయాణంలో నేర్చుకున్నాను.నాకు ప్రిన్సెస్ క్యారెక్టర్స్ చేయడం ఇష్టం. 'బాహుబలి' లో అనుష్క గారి లాంటి క్యారెక్టర్స్. అలాగే యాక్షన్ , మార్షల్ ఆర్ట్స్ బ్యాక్ డ్రాప్ వున్న రోల్స్ చేయాలని వుంది.మూడు తమిళ్ ఫిలిమ్స్ చేస్తున్నాను. అలాగే టోవినో థామస్ తో ఒక మలయాళం ఫిల్మ్ చేస్తున్నాను అని వివరించారు.

# రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న చాందిని చౌదరి 'యేవమ్'





టాలీవుడ్ యువ నటులు చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కన్నడ నటుడు యుగంధర్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'యేవమ్'. నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమాను నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తుండగా.. ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు చాందిని చౌదరి, ఆషురెడ్డిలతో పాటు భరత్‌రాజ్, కన్నడ రాయల్ స్టార్ యుగంధర్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ఆకట్టుకున్నాయి.ఇప్పుడు తాజాగా మూవీ విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను జూన్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వికారాబాద్ లో వరుసగా హత్యలు జరుగుతుండగా.. ఈ హత్యలు ఎవరు చేస్తున్నారు అనేది ఇన్వెస్టిగేషన్ చేయడానికి ఆ ప్రాంతంలో పోలీస్ గా జాయిన్ అవుతుంది చాందిని. మరి ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది చివరకి చాందిని పట్టుకుంటుందా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# టొబాకో యాడ్‌లో నటించేందుకు పుష్ప నిరాకరణ

## పదికోట్లు ఇస్తామని చెప్పినా నో అన్న బన్నీ

'పుష్ప'తో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ పొగాకు కంపెనీల ఉత్పత్తుల్లో నటించేందుకు నిరాకరించారు. ఓ యాడ్‌లో నటిస్తే పదికోట్లు ఇస్తామన్న ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. ఇలా పొగాకు ఉత్పత్తులకు సంబంధించి తన దగ్గరకు వచ్చిన ఓ ప్రకటనను మరో ఆలోచన లేకుండా తిరస్కరించారు. అభిమానులను తప్పుదోవ పట్టించి, వారి ఆరోగ్యానికి నష్టం కలిగేలా ఎప్పుడూ ప్రవర్తించనని స్పష్టం చేశారు. కేవలం నటన మాత్రమే కాదు, సామాజిక బాధ్యతల విషయంలో అల్లు అర్జున్ ముందుంటారు. ఇప్పటికే మొక్కలు నాటే కార్యక్రమానికి తనవంతు ప్రచారం చేస్తూ, అభిమానులను సైతం ప్రోత్సహిస్తున్నారు. డబ్బు, పేరు ప్రఖ్యాతులు కన్నా కూడా అభిమానుల ప్రేమకే ఎక్కువ విలువ ఇస్తానని పలు వేదికలపైనా చెప్పారు. వరల్డ్ టుబాకో డే సందర్భంగా ఈ విషయం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా చక్కర్లు కొడుతోంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప: ది రైజ్'. ఈ మూవీ విడుదలైన తర్వాత దేశవ్యాప్తంగా పుష్పరాజ్‌కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓ ప్రముఖ పొగాకు ఉత్పత్తుల సంస్థ బన్నీని కలిసింది. తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగా ఉండాలని కోరింది. ఈ ఆఫర్‌ను ఆయన నిర్మొహమాటంగా తిరస్కరించారట. ఈ యాడ్ చేస్తే రూ.10 కోట్ల వరకూ ఇస్తామని ఆఫర్ చేసినా, చేయనని స్పష్టంగా చెప్పారట. నేరుగా తీసుకోకపోయినా 'పుష్ప: ది రూల్'లో పుష్పరాజ్ ధూమపానం చేసే ప్రతి సీన్‌లోనూ బ్యాగ్రౌండ్‌లో తమ బ్రాండ్ లోగో కనిపించేలా చూడాలని కోరిందట. అందుకు కూడా బన్ని నో చెప్పారట. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పుష్ప2: ది రూల్' ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ్, అనసూయ, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రంలోని పాటలు యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.




# మిస్టర్ అండ్ మిసెస్ మహి

## - ప్రేక్షకులకు కనెక్ట్ కాలేక పోయిన క్రికెట్ నేపథ్యం




స్పోర్ట్స్ డ్రామాలకి పెట్టింది పేరు బాలివుడ్. హాకీ మొదలుకుని కుస్తీ వరకూ పలు రకాల క్రీడల్ని స్పృశిస్తూ సినిమాలు రూపొందుతుంటాయి. ఈ మధ్యే అజయ్ దేవగణ్ 'మైదాన్' వచ్చింది. ఇప్పుడు క్రికెట్ నేపథ్యంలో 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. రాజ్ కుమార్ రావ్, జాన్వీ కపూర్ జంటగా నటించడం.. అగ్ర నిర్మాత కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ నుంచి వస్తుండడంతో ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి.మహేంద్ర (రాజ్ కుమార్ రావ్) ఓ ఫెయిల్యూర్ క్రికెటర్. మరో ఏడాది అవకాశమిస్తే తానేంటో నిరూపించుకుంటానని బతిమాలతాడు. అయినా తండ్రి వినిపించుకోకుండా తన స్పోర్ట్స్ షాప్ నిర్వహణ బాధ్యతల్ని అప్పగిస్తాడు. మహిమ అగర్వాల్ (జాన్వీ కపూర్)తో పెళ్లి చూపులు ఏర్పాటు చేస్తారు. తన ఫెయిల్యూర్ స్టోరీ చెప్పినప్పటికీ మహేంద్ర మనసు నచ్చి పెళ్లి చేసుకోవడానికి అంగీకారం తెలుపుతుంది మహిమ. వైద్యురాలైన ఆమెకీ క్రికెట్ అంటే పిచ్చి. అలా ఆ ఇద్దరి క్రికెట్ ప్రేమ వాళ్లని ఎక్కడిదాకా తీసుకెళ్లింది విజయవంతమైన క్రికెటర్ కావాలనుకున్న మహేంద్ర కలలు ఎలా నెరవేరాయనేది మిగతా కథ. క్రీడా నేపథ్యంలో సాగే కథలన్నీ ఇంచుమించు ఒకేలా ఉంటాయి. ఫెయిల్యూర్స్‌తో అప్పటివరకూ అండర్‌డాగ్‌లా కనిపించిన హీరో... చివరికొచ్చేసరికి విజేతగా నిలిచి తన కలని నెరవేర్చుకుంటాడు. ఆ మధ్యలో నడిచే డ్రామా ఎంత వైవిధ్యంగా, ఎంత ఆసక్తికరంగా ఉందన్నదే సినిమా ఫలితాన్ని నిర్దేశిస్తురది. హీరోకి కోచ్ కావాలనే కోరిక కలగడం, హీరోయిన్ బ్యాట్ పట్టడంతోనే ఈ కథ ప్రయాణమేమిటో ప్రేక్షకుడికి అర్థమైపోతుంది. మధ్యలో డ్రామా కోసమని మైదానం నుంచి బయటికొచ్చి, భార్యాభర్తల మధ్య ఐడెంటిటీ గొడవని సృష్టించినా అదేమంత రక్తికట్టదు. మహిమ ఇంకా పూర్తిస్థాయి క్రికెటర్ కాకముందే, హీరో మహేంద్ర తన గుర్తింపు కోసం పాకులాట మొదలుపెట్టే సన్నివేశాలు కథకి అతకలేదు. చెప్పాల్సిన కథేమీ లేక ఇలా మరో దారిని ఎంచుకున్నట్టు అనిపిస్తుంది. హీరో, హీరోయిన్ల నేపథ్యం, పెళ్లి ప్రయాణం వరకూ సినిమా ఆకట్టుకుంటుంది. ఆ తర్వాత కథ సాదాసీదాగా మారిపోయింది. ప్రతీ సన్నివేశం ప్రేక్షకుడికి ఊహకు తగ్గట్టుగా సాగుతుంటుంది.

ద్వితీయార్థంలో అయితే హీరోకీ, ఆయన తల్లికీ మధ్య సాగే సన్నివేశాల్లో తప్ప ఎక్కడా మెరుపులు కనిపించవు. కథ, కథనాల కంటే జాన్వీకపూర్, రాజ్‌కుమార్ రావ్ జోడీ నటనే సినిమాని కొంతవరకు నిలబెట్టింది. సినిమాల్లో క్రికెట్ మ్యాచ్‌ని చూపిస్తున్నప్పుడు, ప్రేక్షకుడు నిజంగానే ఓ ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌ని చూస్తున్న అనుభూతి కలిగేలా సన్నివేశాల్ని మలుస్తుంటారు దర్శకులు. కానీ, ఇందులో ఆ తరహా జాగ్రత్తలూ తీసుకోలేదు. హీరోయిన్ వెళ్లి వరుసగా సిక్సర్లు కొట్టి మ్యాచ్‌ని గెలిపించేస్తుంది. రచనలోనే చాలా లోపాలు కనిపిస్తాయి. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. అనయ్ గోస్వామి కెమెరా పనితనం మెప్పిస్తుంది. పాటలు బాగున్నాయి. జాన్ స్టీవార్ట్ ఏడూరి నేపథ్య సంగీతం సినిమాపై ప్రభావం చూపించింది.

# అందరికీ నచ్చిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన స్పందన వస్తోంది. కథా నేపథ్యం కొత్తగా ఉందని, ఎమోషనల్ సన్నివేశాలు కట్టిపడేశాయని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య తమ సంతోషాన్ని పంచుకున్నారు. తఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో సినిమాలను ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారు. సినిమా చూసి నిజాయితీగా రివ్యూ ఇవ్వడంలో తప్పులేదు. కానీ కొందరు సినిమా చూడకుండానే రివ్యూ రాస్తున్నారు. మరికొందరైతే కావాలని నెగటివ్ రివ్యూలు రాస్తున్నారు. అలాంటి రివ్యూలను పట్టించుకోకుండా.. ఎందరో ప్రేక్షకులు సినిమాలు చూడటానికి ముందుకొస్తున్నారని అన్నారు. 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఇలా విశ్వక్ సేన్ సినిమాల ఎంపిక వైవిధ్యంగా ఉందని ప్రశంసలు రావడం ఆనందంగా ఉందని, ఇక ముందు కూడా ఇలాగే ప్రేక్షకులకు కొత్తదనం ఉన్న సినిమాలను అందిస్తానన్నారు. సినిమాకి వస్తున్న స్పందనతో చాలా హ్యాపీగా ఉన్నామని త్వరలో సక్సెస్ మీట్ నిర్వహిస్తామన్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నామని. యువత యాక్షన్ సన్నివేశాలను, డైలాగ్స్ ని బాగా ఎంజాయ్ చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని.. సెకండాఫ్ లో ఎమోషనల్ సన్నివేశాలు బాగా కనెక్ట్ అయ్యామని చెబుతుంటే హ్యాపీగా ఉందన్నారు. బాలకృష్ణగారు, వారి కుటుంబం సినిమా చాలా బాగుందని అభినందించడం.. మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని అన్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588